REDN No 45
M 3813

సికముహ్యానిస్టులు
కాంగ్రెసు

గ్రంధకర్త:- వి.సి.జోసి
వెల- 0-4-0 పావలా

కార్యస్థలము:-
మాదరను బక్కడిపో
సుల్తానుబజారు
హైదరాబాదు దక్కన్

విడిపత్రిక ౦-౧-౬

గోలకొండ పత్రిక

౧౦౨౯౨౫

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్థవార జాతీయ పత్రిక

సంపుటము ౧౯ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౬ తారణ నం. పుష్య బ. 3 (౧-౧-౧౯౪౫) సోమవారము ● సంచిక ౬౬

ని. రా. ఆంధ్ర సారస్వత పరిషత్తు

ద్వితీయ వార్షికోత్సవము

ని. రా. ఆంధ్ర సారస్వత పరిషద్వార్షికోత్సవ మత్యంత వైభవముగా వరంగల్లు నగరమున గత గురువారము ౨౮ డిసెంబరునాడు ప్రొద్దున ప్రకటించినరీతి సరిగా సకాలములో ౧౦ గంటలకు ప్రారంభమయ్యెను. జిల్లాలలోనుండి అన్ని ప్రాంతాలనుండి సభ్యులు ౫౦౦ వరకు వచ్చియుండిరి. ప్రేక్షకులు స్త్రీపురుషులు అంతాకలిసి ౧౦౦౦ కి పైగా ఉండిరి. సభామంటపము బాగా అలంకృతమైయుండెను. ఆహ్వాన సంఘాధ్యక్షులగు శ్రీ ఉదయరాజు రాజేశ్వరరావు వకీలుగారున్నూ కార్యదర్శులగు శ్రీ కాళోజి నారాయణరావుగారున్నూ చాలా శ్రమించి అన్నిఏర్పాట్లు ఉత్తమోత్తమముగా చేసియుండిరి. ఏలాటి కొరతయులేకుండా అభ్యాగతులకు సౌకర్యాలు సమకూర్చిన శ్రీ ఉదయరాజుగారి దీక్షత ఎంత పొగడినను లోపములేదు. వారెదుట లేకున్నను వారిచే నియుక్తులైనవారు చురుకుగా సక్రమముగా పనిచేసిరి. సభామంటపము వారి బంగ్లాలోనే ఏర్పాటైయుండుటచే అభ్యాగతులకు ఇబ్బందియే లేకుండెను. కాళోజిగారు నిద్రను పారద్రోలి అలసటలేకుండా పనిచేసిరి.

సభా ప్రారంభము వైదిక ప్రార్థనతో అయ్యెను. శ్రీరాజా బహద్దరు వెంకట రామారెడ్డిగారు సభను ప్రారంభించిరి. వారియుపన్యాస మిదివరకే ముద్రితము. తర్వాత శ్రీ ఉదయరాజు రాజేశ్వరరావుగారు తమ ఆహ్వాన సంఘాధ్యక్షోపన్యాసమును వినిపించిరి. అదియు ఇదివరకే ముద్రితము. తర్వాత సురవరం ప్రతాపరెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసమును సంగ్రహించి ౧౫ నిమిషాలు మాట్లాడి కార్యక్రమమును ప్రారంభించిరి. సందేశములు పలు ప్రాంతాలనుండి వచ్చెను. శ్రీ కాశీ విశ్వారాధ్య పీఠాధిపతులగు శ్రీ శ్రీశ్రీ వీరేశ్వర శివాచార్యులుగారు(పూర్వాశ్రమమున పండిత శ్రీ చిదిరెమఠం వీరభద్ర శర్మగారు)పంపిన సందేశమును వినిపించిరి. (అది ముందు ప్రకటింపబడును) మరియు శ్రీ కొండా వేంకట రంగారెడ్డిగారు శ్రీఖండవల్లి నరసింహశాస్త్రి శిరోమణిగారు మున్నగు పెద్దలు పంపిన సందేశాలను వినిపించిరి. తర్వాత శ్రీ ఆదిరాజు వీరభద్రరావుగారు పరిషత్తువారేర్పాటుచేసిన గ్రంధప్రదర్శనమునకు అధ్యక్షతవహించి తమ అధ్యక్షోపన్యాసమును వినిపించిరి- అదియుదివరకే సంగ్రహరూపమున ముద్రితము. ఆశాఖ కార్యదర్శిగారగు శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు ప్రదర్శనకు వచ్చిన పత్రికలు పుస్తకాలు నాణెములు తాళపత్రులు మున్నగువాని వివరముల నివేదిక చక్కగా నిరూపించి వినిపించిరి. తర్వాత సభ్యులందరున్నూ ప్రదర్శనమును తిలకించిరి.

మధ్యాహ్నము సరిగా మూడుగంటలకు సాహిత్యశాఖా సమావేశము శ్రీ ఒద్దిరాజు సీతారామచంద్రరావుగారి అధ్యక్షతలో జరిగెను. అధ్యక్షుల ఉపన్యాసానంతరము శ్రీ సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రిగారు యతిప్రాసలనుగూర్చి శ్రీ బిరుదు వేంకట శేషయ్యగారు కావ్యరసమునుగూర్చి శ్రీ ఒద్దిరాజు రాఘవ రంగారావుగారు సాహిత్యమునుగూర్చి ఇంకా పలువురు ఉపన్యసించిరి.

సాయంత్రము ౬-౩౦ గంటలనుండి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి అధ్యక్షతలో స్నాతకోత్సవము జరిగెను. పరిషత్తువారేర్పాటుచేసిన పరీక్షలలో చాలామంది పాల్గొనియుండిరి. అందు ఇద్దరుస్త్రీలు కృతార్థులైనవారిలో సభకు వచ్చియుండిరి. ఆవివరాలుముందు తెలుపబడును, శ్రీ బూర్గులవారు అధ్యక్షోపన్యాసమును వినిపించిరి. అదియిదివరకే ముద్రితము తర్వాత శ్రీచందా కాంతయ్యగారు చక్కని భాషతో ఉద్రేకపూరిత భావాలతో ఆంధ్రాభిమానము పరిపూర్ణరూపము నొందెనా అన్నట్లుగా తాము సమ జీవితమును ఆంధ్రసేవకై వినియోగింతుమనియు, తనకిల్లుకూడా నాది అన్నట్టిది లేదనియు తనకు జాగీరు రుసుములు లేకున్నను, దత్తపుత్రాదులరీతి తనకేఆస్తియు సంక్రమించకున్నను, తాను రైతులను డిపి చిసంపాదింపకున్నను, తాను తన కష్టార్జితమునే ఆంధ్రుల అభివృద్ధికి వినియోగింతుమనియు చక్కని యుపన్యాసమును గావించిరి. సభ్యులు వారి నిరాడంబరతకు, వారి వాగ్ధాటికి,వారివినయ సంపత్తికి; వారి సేవాదీక్షకు ముగ్ధులై చాలా ఆనంద చకితులైరి. శ్రీ చందా కాంతయ్యగారు చందావారు కారని వారు ఆంధ్రవిద్యాభివర్ధనీ చంద్రునికి చంద్రకాంతులని ఛలోక్తిగా శ్రీ సురవరమువారు వారినివర్ణించిరి. శ్రీచందా కాంతయ్యగారు స్నాతకులకు పతకములను బహుమతులను, జయపత్రములను ఇచ్చిరి. ప్రథమదిన సమావేశము లు గురువారము రాత్రికి ముగిసెను. రాత్రి ౧౦ గంటలనుండి ఒక అలియాబాదు రెడ్డిబాలిక శ్రీరాజా బహద్దరుగారి జీవితమును ౧౫ నిమిషాలపాటు తందానకథగా చెప్పెను తర్వాత జంగము కథ చెప్పేవారు బలమూరు కొండయ్య (వెలమ) కథను రాత్రి ఒంటిగంట వరకు చెప్పెను. తుదివరకు ప్రేక్షకులు ముచ్చటతో వినిరి.

తక్కిన రెండురోజుల విశేషాలు ముందు తెలుపబడును.

తూర్పు బెంగాలుపై జపాను బాంబులు

౨౦ డిసెంబరు సాటివార్తగా ౨౪ డిసెంబరు నాడు ఇండియా సైనికవార్త ఇట్లు ప్రకటించబడినది.

"జపానుబాంబుల విమానాలు కొన్ని, పోయిన శనివారము తూర్పు బెంగాలులో ఒకచోట ప్రవేశించెను మనవిమానాలు వారు అందుకొందు శత్రువిమానాలు పదిగాల్పి నాలుగు మరికొంత చెడగొట్టి నారు మనవిమానాలకు నష్టమేమియు లేదు కాని అక్కడి సిపాయిలలో కొందరు చచ్చినారు.

ఆయుర్వేద విశారద పరీక్షాఫలితములు

౨౫-౧౧-౧౯౪౪ తేదీనుండి మూడురోజులు హైదరాబాదులో, కోరుట్ల వి?? ద మెట్టు?లో జరిగిన విశారద పరీక్షలో సీక్రిందివారు మాత్రము ఉత్తీర్ణులైరి-

ప్రథమ శ్రేణి

౧ యం, వెంకటాచారి

ద్వితీయశ్రేణి

౨ వ్యాసభట్టు రామచంద్రం

3 అయ్యవారు వెంకటనరసయ్య

౪ కగ్నంటి నరసయ్య

౫ తోగటి అంబయ్య

౬ అయ్యవారు శ్రీపతయ్య

౭ జాగిలి వెంకటరాం

నోటు- ముందు జరుగబోవు పరీక్షలు ౨౫ ఏప్రిల్ ౧౯౪౫ తారీఖున జరుగును. గనుక ముందుగా కార్యదర్శివద్ద దరఖాస్తులు పంపవలెను-

నిజాం ఆయుర్వేదసంఘాధ్యక్షులు
శిరోమణిసూర్యనారాయణశాస్త్రి

---

౪ ఉ-౧౯౪౫ శనివారం బాలసముద్రం హనుమకొండ కాకతీయ మహాసభ వెయ్యిస్తంభాల ఆలయమునందు ఆంధ్రమహాసభ ప్రాంతీయ కార్యదర్శిగారగు శ్రీయుత సి. రామనాథం బి. ఏ. గారి అధ్యక్షతన జరుగును.

... ...

పులిచింతల తాలూకా కుల్లూరు వాస్తవ్యులగు జ్ఞానదేవుల రామయ్య పూరించి బాకీల ఉంచి దర్శనమునకు వెళ్ళిన ఆర్యసమాజ ప్రచారకులకు దానమిచ్చెను.

... ...

మా. వెంకట్యాలపల్లి తా. పర్కాల్ జిల్లా వరంగల్ గ్రామములో గంటసేపు వెంకట్రామయ్య (రాజుగారి) పత్ని మల్లికాంబ [౬౫సంఖ] వయస్సుతో శివైక్యమయ్యెను. భర్త చనిపోయిన వార్త విని ఒక నిట్టూర్పువిడిచి మరణమును పొందినది. వీరు కాకతీయుల కాలములోని వంశీకులు. ఈమె శివపూజా ధురంధరులు.

... ...

సికింద్రాబాదు బోర్డులో స్థానిక ఆర్యసమాజమువారి ౧౫వ వార్షికోత్సవంజరుగును. కలకత్తా స్థానంనుండి వచ్చిన సుప్రసిద్ధ వక్తలిందుపన్యసింతురు. ౫ జనవరినుండి ౭ జనవరివరకు సభలు జరుగును.

గాంధీ గారికి జబ్బు

మహాత్మా గాంధీగారికి ఒక వారమునుండి జబ్బుగానున్నది జ్వరమువచ్చి వదిలెను చాలాసీక బందివారు మరల తీవ్రమైన జబ్బుచేసినది దగ్గు చాలా హెచ్చుగా ఉండినది అందుచేత అన్నదమ్ములను ధారాలంచేస్తున్నది

ఆంధ్రగాన మహాసభలు.

సికింద్రాబాదులో ౧౯౪౫ జనవరి ౫, ౬, ౭ తేదీలయందు పొద్దున్నెను ౬ గంటలనుండి గాన సభలు శ్రీ గోపాల కృష్ణభక్త సోదరీమండలి మహోద్యమ జరుగుటేయవాలాలో జరుపబడును ప్రతిదినము ఒక గంట ముందుగా హాలువద్ద టికెట్లు అమ్మబడును-

త్యాగరాజ మహోత్సవము

హైదరాబాదు హైకోర్టు సొసైటీవారు నగరములో ౭ జనవరి బుధవారమునాడు శ్యామాపాల కూడా నైజాం నీ వి హాలులో త్యాగరాజ మహోత్సవం జరుపుదురు. ప్రొద్దున ౧౦ నుండి ౧౧-౩౦ వరకు సాయంత్రం ౬ నుండి ౯ వరకు ఈ యుత్సవం జరుగును. అందరున్నూ ఉత్సవమునకు ఉచితముగా తిలకించవచ్చును

సికింద్రాబాదు కవాడిగూడా ఆర్యసమాజమునకు నీక్రింది కార్యకర్తలు ౧౯౪౫ సంవత్సరమున పనిచేయుటకై ఎన్నుకొనబడిరి.

౧	శ్రీమాన్ స్వామి స్వామి	ప్రధాన
౨	శ్రీ, జగదీశ్వరయ్య	ఉపప్రధాన
3	శ్రీ, లక్ష్మీనారాయణ	మంత్రి
౪	బి. హనుమంతరావు	ఉపమంత్రి
౫	వ. రాజు	కోశాధిపతి
౬	శ్రీ, శేషాద్రి	పుస్తకాధ్యక్షుడు
౭	శ్రీ, సోమయ్య	(ఇద్దరి సహాయంతో) మంత్రి వ్యాయామశాల

సమాజోద్దేశము కార్యరూపమున పరిణమింప చుటకై కృషిసల్పి పదుచేయుగోరు సభ్యులచే (పై కార్యకర్తలతోసహా) కూడికొనిన తొలి ఆ.౧౯౪౫ సభ నిర్మింపబడెను.

శ్రీబాలమిత్ర నాట్యమండలి

సికింద్రాబాదు

ఈ మండలివారు సికింద్రాబాదునందు చిత్రటాకీసులో గత శనివారము ౨౪-౧౨-౧౯౪౪ ఉద యమున శ్రీకృష్ణతులాభారము నాటకము ప్రదర్శించిరి. ప్రదర్శనము తెలంగాణ శ్రీ భారతమాత బాల సహాయార్థమై కొనసాగించిరి. ప్రేక్షకులు సామ్యులత్యంత రాతీదు కాని ప్రేక్షకులు చాలా ఆశ్చర్యముగా వివ్వసించిరి పాత్రధారుల ఆటపాటలు ప్రశంసనీయము పదునారేండ్లు కొన్ని సంవత్సరములనుండి కొందరు పౌర మహాశయుల సహాయముతో నడుపబడుచున్నది. ఉపాధ్యాయులు ఆత్యుత్సాహముతో సేవచేయుచున్నారు. కాని వారికి తగినంత ప్రోత్సాహమునిచ్చి పాఠశాలాభివృద్ధికై స్థానిక మహాశయులు పాటుపడవలసి యున్నది, నవరు ప్రదర్శనమునకు వచ్చినవారు కొందరు మహోన్నతులు, శాస్త్ర, వ్యాపకులు అతి చమత్కృతులతో ప్రాయంనందు ధన్యవాదములు ?? మునందు శ్రీయుత వాసుదేవ ముదల్యారుగారు పాఠశాలకై పోరాల సహాయమున్నవరకును తెలిపిరి. ఈ నాట్యమండలి అధ్యక్షులగు శ్రీయుత నారాయణ పిళ్ళెగారికిని, మండలి వారికిని ప్రేక్షకులకు ధన్యవాదములతో విరమించిరి,

... ...

నిజాంరాష్ట్ర గౌడజన స్థాయిసంఘము

నిజాంరాష్ట్రగౌడజన సంఘసభనుండి ఆర్ బాలయ్యగౌడ సత్తెవారుగారు నియమింపబడిన గ్రామ్యగ్రామములకు పోయియుండిరి-

వెంకట్ రామరెడ్డి సిరిసిల్ల పెనుతలవాడ కరీంనగరము జగత్యాల మున్నగు స్థలములు పండిత శ్రీకృష్ణస్వామి నాయుడుగారు గౌడులదుర్వ్యసనముల వృద్ధికి గౌడుల నాస్తిక మనుకరించు ప్రచారము చేసినారు తాలూక రామారెడ్డితో గస్తుకం నరుసాగౌడనారిబింగి కుల్లాగౌడ బాలాగౌడ గారి పోరాటమువల్ల (౧:౫) రూపాయలు చందా వసూలు చేసినారు-

... ...

గోలకొండపత్రిక

తారణ సం॥ పుష్య బ॥ 3 సోమవారము

హిందూ మహాసభ

శ్రీ శ్యామప్రసాద ముఖర్జీ గారి అధ్యక్ష్యములో ౨౬ వ అఖిల భారత హిందూమహాసభ బిలాసపూరు అను స్థలములో గత ఆదివారము ౨౪ డిశంబరునాడు జరిగెను. అధ్యక్షుల ఉపన్యాసము ఉత్తేజకరముగా ఉన్నది. పాకిస్థాను ఏర్పడజాలదనీ ఏర్పడితే దాన్ని రద్దుచేసి తీరుతామనీ వారన్నారు. తత్రభవానులగు పటేల్ వైద్యాయిగారు భారతదేశమునకు పట్టిన రోగానికి కావించిన నిదానమును ఖండించినారు. "సగం వైద్యుడైతే రోగి ప్రాణాంతకం" అని శాస్త్ర సామెతకలదు. అక్కడ అట్టి పరిస్థితియే యేర్పడియున్నదని ముఖర్జీగారన్నారు. ఇంగ్లీషువారు తమ అధికారాన్ని వదలకోరని ముఖర్జీగా రభిప్రాయపడినారు.

వీరి యుపన్యాసములో దేశభక్తి వ్యక్తమైనది. ఈమహాసభ మతశాఖికమైనది. కేవలము హిందువుల కొరకే ఏర్పడినట్టిది ముస్లింలీగుకు ఇది జవాబు. ఈ రెండున్నూ పరస్పరం వివాదపడుటవలన దేశానికి తీరని కష్టం కలుగుతుంది. అయినా గుడ్డిలో మెల్లగా రెంటిలో హిందూమహాసభ యే మెదలుగా కానవస్తున్నది.

హిందూమహాసభ, లీగుమత రాజకీయములను బ్రిటిషు రాజకీయాలను విమర్శించుటవల్లనే లాభము పొందజాలదు ఈమహాసభ ఒక ప్రచండమగు శక్తి ఉత్పన్నింప జేయవలెను. అదృక్పథము కానరాలేదు. హిందువులకు పట్టిన జాడ్య మేమి? దానికి తగినచికిత్సయేమి? అని యీమహాసభ ఆలోచించుటలేదు. అందుచేత ఇది కాంగ్రెసుకు ఎన్నటున్నా పోటీ చేయజాలదు. ఇతరులను ఇది ఆకర్షింపజాలదు. ఈ మహాసభ నాయకులను మహారాజులను సంతోషపెట్ట జూస్తున్నది. లీగువారు ముస్లిం సంస్థానాలను సమర్థించితే మహాసభవారు హిందూసంస్థానాలను సమర్థించు అలవాటు పెట్టుకొన్నవి. లీగువారు సంస్థానాలలో ముస్లిములకై మరొక లీగును ఏర్పాటుచేస్తే హిందూ మహాసభవారున్నూ సంస్థానాలలో హిందువులకై ఒక సంస్థాన మహాసభను లేవదీసినారు. ఇట్టివాటివల్ల లాభము కానరాదు.

హిందువుల అభివృద్ధికయి ఒక ప్రణాళికను ఏర్పాటు చేయవలెను. ఆ ప్రణాళికను తొందరగా దీక్షతో పట్టుదలతో అమలుపెట్టవలెను. హిందువులలో ఐకమత్యము పూర్తిగా నశించినది. ఎందుకు నశించినది అని విచారించవలెను. ఐక్యత నశించుటకు అనేక కారణాలున్నవి. అందు అంటరానితనము ముఖ్యమైనది. అంటరానితనము చాలామంచిదనినమ్మేపెద్దలు ఇంకా ఉన్నారుకదా. అట్టివారికి కోపము కలుగునేమో అని మహాసభ కార్యాచరణకై ఏ ప్రోగ్రామున్నూ, హిందువులకిచ్చుకపోయినచో ఈమహాసభ మూతపడితే విచారపడవలసిన పనిలేదు. పరమతాలలో చేరితే పోవునట్టి అస్పృశ్యతను మనమతమందే మొదలంట రూపుమాపకున్న ఈమహాసభ సాధించిన దింకేమికలదు.

హిందువులలో బహుళత్వమేర్పడినది, నానా సాంప్రదాయములు ప్రబలినవి. కులాలు తగ్గిపోవుటకు మారుగా విజృంభించుచున్నవి. ప్రతికులమువారున్నూ తమకులాన్ని పైపరి మండలములోనో సూర్యమండలాలలోనో ప్రతిష్ఠించుటకయి ప్రయత్నాలు చేయుచున్నారు, కులపట్టింపులను తగ్గించి హిందువులు పరస్పరం ప్రేమించుకొని సన్నిహితులగునట్టి ప్రణాళికను హిందూమహాసభ ఏర్పాటుచేయవచ్చును.

ఒక్కమాటలో చెప్పవలెనన్న హిందూసంఘమందు క్షాత్రగుణము బాగుగా విజృంభించునట్లు తగినచర్యల నవలంబించవలెను. ఇంతవరకట్టివి చేయలేదు. ప్రతి సంవత్సరము మూన్నాళ్ళ ముచ్చటగా సభలుచేసి యెవరిదారిని వారు పోవుచున్నారు. మహాసభవారి దృక్పథం మారవలెను అని కోరుచున్నాము.

ఆహార పదార్థ సేకరణ(3)

అర్ధధాన్యసంగ్రహణము

పూర్వోక్త కారణ సమూహము నుండి [illegible]

[illegible]

చిల్లర బట్టల వర్తకుల సమాఖ్య మేర్పడాలి.

[illegible]

వి. హన్మంత రావు

౨౪వ ఆంధ్ర దేశ గ్రంథాలయ మహాసభాహ్వాన సంఘం

సింగరేణి కాలరీస్ ౧౯-౧౨-౪౪

నేడు జరిగిన ఆహ్వాన సంఘ తీర్మానము ప్రకారము శ్రీ నాగభూషణం, మల్లికార్జునరావు, అర్జునశంకర నారాయణగార్లు ఎన్నికైనారు. [illegible]

౧. శ్రీ, జేపాంపల్లి రామానుజరావుగారు వరంగల్

౨. శ్రీ. [illegible]

౩. శ్రీ. [illegible]

అకునూరి లక్ష్మీనారాయణ

సం. కార్యదర్శి

తూకాల దోపిడీ!!

గొట్టంనిలువు దోపిడీ!!

గత సంవత్సరము మాదిరిగానే గోదాములు ఈ సంవత్సరము [illegible]

[illegible]

చిలూ్కూరు గ్రామ సంఘము

[illegible]

లెవీ వసూళ్లు

[illegible]

ఆపస్తంభీయ సంస్కార ప్రచారక పరిషత్తు

[illegible]

౧ ప్రవేశిక ప్రాథమిక విభాగము

౨ సంస్కార విశారద

౩ సంస్కార పారగ

అని యేర్పరచబడినవి. [illegible]

కార్యదర్శి,

హిమకుంతల నృసింహశాస్త్రి

[illegible]

హైదరాబాదు [illegible]

[illegible]

ఇట్లు

ఎస్. భూపతిరెడ్డి

[illegible]

ఇప్పటి ని. రా. ఆంధ్రమహాసభా కార్యనిర్వాహక వర్గాలన్నీ అక్రమమైనవి

కమ్యూనిస్టులు ఉద్యమానికి తీరని నష్టం కలిగించినారు

ప్రముఖ ఆంధ్రుల సంయుక్త ప్రకటన

[illegible]

[illegible]

బాగాత్ 1 అన్నిమార్కెట్లు

పుబల్గా బాగాతు

పంటలస్థితి

[illegible]

గురుమట్కాల

ప్రజల మొర

[illegible]

(గో- వ)

[illegible]

ని. జా. ఆంధ్ర సారస్వత

పరిషత్తు శాఖ స్థాపన

[illegible]

అధ్యక్షులు — డాక్టర్ ఎస్. ఎస్. ఆచార్యగారు.

కార్యదర్శి — జే. వాసుదేవశర్మగారు.

[illegible]

వడ్లు, బియ్యముల ప్రాథమిక విక్రయస్థానముల పట్టిక

జిల్లా పేరు	ప్రా. వి. స్థానము పేరు	120 సేర్ల పల్లాకు ఎక్కువలో ఎక్కువ ధర (తూకంతో) దొడ్డువి బియ్యము రు.	అ.	వడ్లు రు.	అ.	కిచిడీ బియ్యము రు.	అ.	వడ్లు రు.	అ.
మెదక్	1 మెదక్	32	8	21	0	37	8	24	4
	2 అందోల్	32	8	21	0	36	8	23	12
	3 సిద్దిపేట	31	8	20	4	36	8	23	12
	4 కొల్లారెడ్డి	32	8	20	12	36	8	23	12
	5 కలబగూరు	32	8	21	0	37	8	24	4
మహబూబునగర్	1 మహబూబునగర్	32	0	20	12	38	8	25	0
	2 నాగర్ కర్నూల్	30	8	19	12	37	8	24	4
	3 మక్తల్	31	8	20	4	38	8	25	0
	4 వగ్గి	30	8	19	12	37	8	24	4
	5 సమస్థాన వనపర్తి	30	8	19	12	37	8	24	4
	6 సమస్థాన అమరచింత	30	8	19	12	37	8	24	4
	7 సమస్థాన జటప్రోల్	30	8	19	12	37	8	24	4
	8 సమస్థాన గోపాలపేట	30	8	19	12	37	8	24	4
	9 షాద్ నగర్	32	0	20	12	37	8	24	4
	10 నారాయణపేట	30	8	19	12	37	8	24	4
	11 బాదేపల్లి	32	0	20	12	37	8	14	4
నల్గొండ	1 నల్గొండ	31	0	20	0	36	8	23	12
	2 జనగామ	32	0	20	12	38	8	25	0
	3 సూర్యాపేట	31	0	20	0	37	8	24	4
	4 భోనగిరి	32	0	20	12	37	8	24	4
	5 హుజూరునగరు	31	8	21	0	36	8	23	12
	6 మిర్యాలగూడెం	29	8	19	0	36	0	23	4
	7 దేవరకొండ	31	0	20	0	36	8	23	12
నిజామాబాద్	1 నిజామాబాద్	31	8	20	4	36	8	24	0
	2 ఆర్మూరు	30	12	19	12	35	12	23	8
	3 కామారెడ్డి	31	8	20	4	36	8	24	0
	4 బన్స్వాడా	30	12	19	8	35	12	23	4
	5 బోధన్	31	4	20	0	36	4	23	12
వరంగల్	1 వరంగల్	32	0	20	12	38	8	25	0
	2 ఖమ్మం	31	8	20	4	38	8	25	0
	3 మహబూబాబాదు	31	8	20	4	38	8	25	0
	4 మధిర	31	0	20	0	38	8	25	0
	5 పాఖాల్	30	0	19	4	37	0	24	0
	6 ములుగ్	30	0	19	4	36	0	23	4
	7 ఎల్లందు	30	8	19	12	37	8	24	4
	8 ఖమ్మంపూరు	32	8	21	0	38	8	23	0
	9 బూర్గంపహాడు	31	8	20	0	36	8	23	12
	10 పాల్వంచ	31	12	20	8	37	0	24	0
కరీంనగర్	1 కరీంనగర్	31	0	20	0	35	8	23	0
	2 జగత్యాల్	31	0	20	0	35	8	23	0
	3 హుజూరాబాదు	31	0	20	0	36	8	23	12
	4 మహదేవపురము	29	8	19	0	34	8	22	4
	5 పర్కాల్	31	0	20	0	36	8	23	12
	6 సిరిసిల్ల	31	0	20	0	35	8	23	0
	7 సుల్తానాబాదు	31	0	20	0	35	8	23	0
	8 పెద్దపల్లి	31	0	20	0	35	8	23	0
	9 కోరట్ల	31	0	20	0	35	8	23	0
	10 మెట్ పల్లి	31	0	20	0	35	8	23	0
	11 జమ్మికుంట	31	0	20	0	36	8	23	12
ఆదిలాబాద్	1 నిర్మల్	29	0	18	12	32	8	21	0
	2 లక్సెట్టిపేట	30	0	19	4	34	0	22	0
	3 చెన్నూరు	29	8	19	0	33	8	21	12
	3 ఖానాపూర్ (ఎల్లదవు)	28	0	18	0	32	0	20	8
అత్రాపుబల్దా	1 అన్ని మార్కట్లు	32	8	21	0	37	8	24	4
బాగాత్	1 అన్ని మార్కట్లు	32	8	21	0	37	8	24	4

శిస్తువసూలు
రైతులకు సూచన

ఖరీఫు ఆబి శిస్తువసూలు కాలము ఇప్పుడు [illegible] రెండవవారములో. నేను తెలంగాణాలో [illegible] గ్రామములు తిరిగి రైతులతో [illegible] తెలిసిన సంగతి: — [illegible]

[illegible]

రైతులకు సూచన ఇచ్చేదేమనగా ఈ శిస్తు చెల్లించు కాలములో [illegible] ధాన్యము [illegible] గోదాములో చేర్పించండి. [illegible]

[illegible]

ఎస్. భూపతిరెడ్డి.

పటువారి గారి ఖతల్

[illegible]

గద్వాల వార్తలు

(స్వ. వి)

[illegible]

[illegible]

సభలు

[illegible]

చందా వివరాలు
సంవత్సరము చందా ౮ హాలీ రూపాయలు
ఆరు నెలలకు ౪ రు ,, ,,
బ్రిటిషిండియాకు చందా ౭ కల్దారు రూ.
విడి ప్రతి ౦-౧-౪
[పాత ప్రతి వెల ప్రత్యేకము

[illegible] 66

గోలకొండ పత్రిక
Golkonda Patrika

Published on every Monday and Thursday. Hyderabad-Dn.

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

1—1—1944

[illegible]

[illegible] ౪-౧౯౪౪

సంపాదకులు గోలకొండ పత్రిక హైదరాబాదు.

[illegible]

కరీంనగరము జిల్లా బహిరంగ సభలకు అనుజ్ఞనీయని కారణము

[illegible]

[illegible]

శ్రీ రామానంద తీర్థ గారి పర్యటన

[illegible]

కావలెను

మాకం పెనీకి హైదరాబాదు రాష్ట్రమున ప్రాతినిధ్యము వహించి స్పెషల్ లేక ఆర్డనరీ ఏజంట్లుగా పని చేయుటకు మంచి కమిషను పద్ధతిపై పలుకుబడి కల్గి బాగుగా పని చేయగల వారు కావలెను

వివరములకు [illegible] 182 [illegible]

ఆంధ్రుల చరిత్రము.

[illegible]

[illegible]

గర్భనిరోధిని

[illegible] 1, 2 [illegible] 3,4 [illegible] 10 [illegible] 0.8-0-12.0 [illegible]

నపుంసక తైలం

[illegible] 10 [illegible] 120

డాక్టర్ రత్నంఅండ్ సన్సు మెడికల్ హాల్ [illegible] (హైదరాబాదు) (దక్కన్)

చందాపూర్తియైనవారి నంబర్లు

౯౬	౮౫౩	౧౪౪౦	౧౭౧౫
౧౨౧	౮౫౪	౧౪౪౧	౧౭౧౬
౧౪౮	౯౧౫	౧౪౪౩	౧౭౧౮
౨౫౬	౯౯౦	౧౪౪౪	౧౭౧౯
౨౬౨	౧౦౦౧	౧౫౨౩	౧౭౨౦
౩౨౩	౧౦౦౪	౧౫౮౩	౧౭౨౩
౩౫౧	౧౦౩౭	౧౫౮౪	౧౭౨౮
౪౫౨	౧౦౬౧	౧౬౦౯	౧౭౩౨
౫౦౬	౧౧౭౧	౧౬౧౦	౧౭౩౩
౫౦౭	౧౧౭౨	౧౬౨౫	౧౭౪౧
౫౧౩	౧౧౭౪	౧౬౮౮	౧౭౪౪
౫౩౦	౧౨౧౫	౧౬౮౯	౧౮౪౯
౫౫౭	౧౨౮౯	౧౬౯౨	౧౯౦౧
౫౭౯	౧౩౦౧	౧౬౯౩	౨౫౩౮
౬౪౧	౧౩౦౩	౧౬౯౪	౨౫౪౦
౬౪౩	౧౩౬౯	౧౬౯౫	౨౫౪౧
౭౨౯	౧౪౦౭	౧౬౯౯	౨౫౪౨
౮౨౮	౧౪౩౨	౧౭౦౦	౨౫౪౪
౮౩౩	౧౪౩౩	౧౭౦౨	౨౫౪౬
౮౩౭	౧౪౩౪	౧౭౦౪	౨౫౪౮
౮౩౫	౧౪౬౩	౧౭౦౮	౨౫౫౪
౮౩౯	౧౪౩౮	౧౭౧౦	౨౫౫౬
౮౪౩	౧౪౩౯	౧౭౧౪	౨౫౫౭
౮౫౨			

[illegible] Published by [illegible] Hyderabad-Dn. Editor [illegible] Reddy, B.A. [illegible]